# ఆహ్వానం

కేంద్ర సాహిత్య అకాడమీ
బెంగళూరు

కార్యక్రమం : **సాహిత్యసభ**

అంశం : తెలుగులో క్షేత్ర సాహిత్యం

వేదిక : ఆర్ట్స్‌బ్లాక్ ఆడిటోరియం, ఎస్.వి.యు, తిరుపతి

**తేది : 15.02.2017, బుధవారం, సమయం: ఉ॥ 10 : 30 గం॥**

| | |
|---|---|
| ముఖ్య అతిథి | : **ఆచార్య ఆవుల దామోదరం**, వైస్ ఛాన్సలర్, ఎస్.వి.యు. |
| గౌరవ అతిథి | : **ఆచార్య మేడసాని దేవరాజులు**, రిజిస్ట్రార్, ఎస్.వి.యు |
| ఆత్మీయ అతిది | : **ఆచార్య కవరపల్లి మునిరత్నం**, ప్రిన్సిపాల్, ఎస్.వి.యు |
| ప్రత్యేక అతిథి | : **ఆచార్య కోసూరి దామోదర నాయుడు**, డైరెక్టర్, ఓ.ఆర్.ఐ. |
| సభాధ్యక్షులు | : **ఆచార్య రాచపాళెం చంద్రశేఖర రెడ్డి**, సభ్యులు, సాహిత్యఅకాడమీ |

| **పత్రసమర్పకులు** | | **అంశం** |
|---|---|---|
| 1. ఆచార్య నాగోలు కృష్ణారెడ్డి<br>శాఖాధ్యక్షులు, ఆర్కియాలజి, ఎస్.వి.యు. | - | తెలుగు శాసనాల్లో క్షేత్రాలు-విశిష్టత |
| 2. ఆచార్య పి. నరసింహారెడ్డి<br>విశ్రాంతాచార్యులు, ఎస్.వి.యు. | - | నృసింహ క్షేత్రసాహిత్యం |
| 3. ఆచార్య సి.గోవిందరాజు<br>విశ్రాంతాచార్యులు, ఓ.ఆర్.ఐ. ఎస్.వి.యు. | - | తిరుమల తిరుపతి క్షేత్రసాహిత్యం |
| 4. ఆచార్య ఎస్.రాజేశ్వరి<br>తెలుగు శాఖాధ్యక్షులు, ఎస్.వి.యు. | - | శ్రీకాళహస్తి క్షేత్రసాహిత్యం |
| 5. ఆచార్య జి. బాలసుబ్రమణ్యం<br>తెలుగుశాఖ, ఎస్.కె.యు. అనంతపురం. | - | శ్రీశైల క్షేత్రసాహిత్యం |


సదస్సు నిర్వహణ

**డా॥ పి.సి.వెంకటేశ్వర్లు**

ప్రాచ్యపరిశోధనసంస్థ

శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి

చరవాణి : 9490164963


# ఆముఖం

వెయ్యేళ్ళ చరిత్ర కలిగిన తెలుగుసాహిత్యంలో ఎన్నో కావ్యపుష్పాలు వికసించాయి. అందులో కొన్ని రాజాస్థానాల్లో పరిమళించినవైతే మరికొన్ని ఆధ్యాత్మిక దైవక్షేత్రాలను ఆధారంగా చేసుకొని వికసించినవి. ఇంకొన్ని ప్రజాక్షేత్రాల్లో గుబాళించినవి. అయితే సుప్రసిద్ధ పరిశోధకులు సి.పి. బ్రౌన్, కావలిసోదరులు, వేటూరి, మానవల్లి, దీపాల, రాళ్ళపల్లి, నేలటూరి వంటివారు ఎన్నో కావ్యాలను పరిష్కరించి వెలుగులోకి తెచ్చారు. అయితే ఈ సాహిత్యమంతా ఒకే కోవకు చెందినది కాదు. నైతికప్రబోధ చేసే సాహిత్యం, పురాణప్రత్యేకతను చెప్పే సాహిత్యం, నాయికాభ్యుదయాన్ని చెప్పే సాహిత్యం ఇలా రకరకాలుగా ఉంది. ఇదే మార్గంలో ఆంధ్రదేశంలో దైవక్షేత్రాలను, ఆయాక్షేత్రాల్లో ప్రతిష్ఠించబడ్డ దేవతామూర్తులను ఇతివృత్తంగా చేసుకొని ఎంతో సాహిత్యాన్ని మన కవులు సృష్టించారు. ఆంధ్రదేశంలో ఉన్న తిరుమల తిరుపతి, శ్రీకాళహస్తి, శ్రీశైలం, అహోబిలం వంటి క్షేత్రాలను కేంద్రబిందువుగా చేసుకొని ఎన్నో కావ్యాలు వెలువడ్డాయి. అన్నమయ్య సంకీర్తనలు, వెంగమాంబ సాహిత్యం తిరుమల, తిరుపతిక్షేత్రాన్ని ఆధారంగా చేసుకొని వెలువడింది. అలాగే ధూర్జటి రాసిన శ్రీకాళహస్తి మాహాత్మ్యం, శ్రీకాళహస్తీశ్వర శతకం వంటివి శ్రీకాళహస్తిక్షేత్ర మాహాత్మ్యాన్ని తెలిపే గ్రంథాలుగా చెప్పుకోబడ్డాయి. శ్రీనాథ మహాకవి రాసిన శివరాత్రిమహాత్మ్యం, కాశీఖండం, భీమఖండం వంటివి శ్రీశైలక్షేత్ర ప్రభావాన్ని తెలిపే గ్రంథాలు. ఇవేకాకుండా ఆంధ్రదేశంలోని క్షేత్రాలను, వాటి విశిష్టతను వివరిస్తూ ఎన్నో శాసనాలు వేయబడ్డాయి. పక్కనే ఉన్న తమిళ, కన్నడ సాహిత్యాల్లో కూడా తెలుగుక్షేత్రాల ప్రస్తావన అధికంగా కన్పిస్తుంది.

ఈ క్షేత్రసాహిత్యం వెలువడిన విధానాన్ని, రాయబడ్డ పద్ధతిని, వాటి విశిష్టతను తెలుసుకోవడానికి ఈ కార్యక్రమం ఉద్దేశించబడింది. తెలుగులో ఎక్కువ క్షేత్రాలు రాయలసీమలో ఉండడం, ఈ ప్రాంతంనుండే ఎక్కువ క్షేత్రసాహిత్యం రావడం గమనించదగ్గ విషయం. ఈ విషయాలన్నింటిని వ్యాసాలరూపంలో పత్రసమర్పకులు తెలియజేస్తారు. వీటిపై అనేక విషయాలను చర్చించుకోవడానికి రావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం.

**డా॥ పి.సి. వెంకటేశ్వర్లు**
సదస్సు నిర్వాహకులు